బీఆర్ఎస్ నేత మృతికి మాజీ మంత్రుల సంతాపం

రఘురామారావు అంత్యక్రియల వద్ద మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, నాగం జర్దనాన్‌రెడ్డి

రేవల్లి, ఏప్రిల్ 8 : మండలంలోని కేశంపేటకు చెందిన బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రఘురామారావు అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల్లో భాగంగా పాడె మోసి రఘురామారావు మృతి పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి బీఆర్ఎస్ నేత తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి శ్రీధర్, లోక్‌నా థ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రఘురామారావు కుటుంబానికి సంతాపం తెలిపి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

బాధితులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

- ఎమ్మెల్యే విజ యుడు

అలంపూర్ చౌరస్తా, ఏప్రిల్ 8 : నిరంతరం ప్రజల తోనేఉంటూ ప్రజాసమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే విజ యుడు అన్నారు. మంగళవారం ఉండవల్లి మండలంలోని అలంపూర్ చౌరస్తాలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతినిత్యం గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసు కొని గ్రామాల సమస్యలను పరిష్కరిస్తున్నాని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా నడవాలన్నారు. అనంతరం అలంపూర్ నియోజకవర్గంలో అయిజ, ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాలకు చెందిన చెందిన 88 మంది బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే అలంపూర్, ఉండవల్లి, మానవపాడు మండలాలకు చెందిన 71 మంది బాధితులకు చెక్కులను అంద జేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలంకారిక చేపలకు మార్కెట్లో డిమాండ్

- నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టి ట్యూట్ డైరెక్టర్ బార్బుద్దే

శిక్షణ శిబిరంలో విద్యార్థులతో నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ బార్బుద్దే

పెబ్బేరు, ఏప్రిల్ 8 : అలంకారిక చేపలకు పెరు గుతున్న డిమాండ్ దృష్ట్యా వాటి ఉత్పత్తి, మార్కెటింగ్‌పై దృష్టి సారించాలని ఐసీఏఆర్, నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టి ట్యూట్ డైరెక్టర్ ఎస్‌బీ బార్బుద్దే అన్నారు. పెబ్బేరులోని మత్స్య శాస్త్ర కళాశాలలో మూడు రోజులపాటు జరిగే అలంకారిక చేపల ఉత్పత్తి, మార్కెటింగ్ అంశంపై ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అలంకారిక చేపల పరిశ్రమలో పెరుగుతున్న అవకాశాలను మత్స్యకారులు ఉప యోగిం చుకోవాలన్నారు. ఈ రంగంలోకి ప్రవేశించాలంటే తక్కువ పెట్టు బడి, తక్కువ స్థలం, ప్రాథమిక సాంకేతిక పరి జ్ఞానం అవసర మౌతుందన్నారు. యువత, మహిళలు చిన్న స్థాయిలో చేపల వ్యాపారాన్ని చేపడితే మంచి ఆదాయం లభిస్తుందని ఆయన సూచించారు. కార్యక్రమానికి ఐసీఏఆర్, ఎన్ఎంఆర్ఐ ప్రిన్సిపాల్, సైంటిస్టు డాక్టర్ బసవరెడ్డి, కళాశాల అధ్యాపకులు భానుప్రకాశ్, ముత్తప్పఖవి తదితరులు పాల్గొన్నారు.

ధ్యానం, నడక తప్పనిసరి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

వనపర్తి టౌన్, ఏప్రిల్ 8 : ఆరోగ్యం బాగుండాలంటే ప్రతిరోజూ ధ్యానం, నడక తప్పనిసరిగా చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత, న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి రజిని అన్నారు. మంగళవారం వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా జడ్జి, న్యాయ సేవా ధికార సంస్థ కార్యదర్శితోపాటు డీఎంహెచ్‌వో శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్ మంజుల, న్యాయవాది ఉత్తరయ్య తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో సువర్ణ, శ్రీనివాసులు, సురేశ్, నవీన్, బుచ్చయ్య పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి..

పాన్‌గల్, ఏప్రిల్ 8 : విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా జడ్జి రజిని అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీలో విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే పోక్సో యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేస్తామన్నారు. బాలలను పనిలో పెట్టుకోవద్దని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబర్ ఉత్తరయ్య, రఘు, హెచ్ఎం హేమాలత పాల్గొన్నారు.

TAGORE COLLEGE OF EDUCATION
(Recognized By N.C.T.E. & Affiliated to Palamuru University, Mahabubnagar)
TEACHERS COLONY IEEJA – 509 127, JOGULAMBA GADWAL – DIST., T.S.
WANTED PRINCIPAL
Applications are invited from the Qualified Candidates for the following Post:-
1. Principal – (1) Ph.D. in Education & Any Pedagogy Subject with Eight Years of Teaching Experience in Teacher Education Institutions. (2) P.G. in respective Subject with 55% Marks and M.Ed. with 55% Marks.
NOTE: Eligible Candidates may send their Resumes within 5 Days to the College E-Mail ID: tagr3314@gmail.com.
ContactNo's:9885853791, 9885714938 -Correspondent

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తిలో చిన్నారికి పౌష్టికాహారం తినిపిస్తున్న వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 8 : గర్భిణుల ఆరోగ్యం, పోషకాహారం ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలపై కుటుంబ సభ్యులు, భర్తలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఏప్రిల్ 8 నుంచి 22వ తేదీవరకు నిర్వహించనున్న పోషణ్ పక్వాడ్ (పోషణ పక్షం) కార్యక్రమంలో భాగంగా మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కన్వర్జేన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లు , సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణుల రక్త హీనతకు పోషకాహారలోపం కారణమని, అవగాహన కల్పించాలని సూచించారు. హిమోగ్లోబిన్ శాతం 13 ఉండేలా చూసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ యాదయ్య, జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు, జిల్లా సంక్షేమశాఖ అధికారి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

జీపీవో పోస్టుల నియామకాలు..

గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకే ప్రభుత్వం జీపీవో పోస్టుల నియామకాలు చేపడుతుందని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జీపీవోల నియమాక అంశంపై ప్రభుత్వం పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏలకు అవకాశం కల్పించిన నేపథ్యంలో ఆప్షన్లు పెట్టుకునే విషయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆప్షన్లు కోరుతూ ఈనెల 16వరకు గడువు పెట్టిందన్నారు. సమావేశంలో ఏవో భానుప్రకాశ్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి..

కొత్తకోట, ఏప్రిల్ 8 : పిలల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దండుగడ్డ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణపక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు పోషహారంపై అవగాహన కల్పించాలని అంగన్‌వాడీ టీచర్లుకు సూచించారు. రెండేండ్ల వరకు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్‌తోపాటు తాసీల్దార్ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమశాఖ అధికారి సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, సహకార సిబ్బంది నరేశ్, ఉపాధ్యాయులు నరసమ్మ, పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఉన్నారు.

సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని 2వ నెంబర్ రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం కొత్త కోట మండలం ముమ్మాళపల్లిలో కలెక్టర్ పర్యటించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన చరమందా, లక్ష్మి ఇండ్లకు వెళ్లి సన్నబియ్యం అందాయా లేదా అని ఆరా తీశారు. వారి ఇంట్లోనే సన్న బియ్యంతో వండిన భోజనాన్ని కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. అనంతరం దళితులకు ఆలయ ప్రవేశం కల్పించడం లేదని కలెక్టర్ దృష్టికి పలువురు తీసుకురాగా, తారతమ్యాలు లేకుండా ఉండాలని సూచించారు. కులవివక్ష చూపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ..

మండల కేంద్రంలోని భగీరథ చౌరస్తాలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ ఆదర్శ్ సురభి తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన తేమశాతాన్ని బట్టి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు.

విద్యార్థులకు ఇబ్బందులు రానీయొద్దు..

మదనాపురం, ఏప్రిల్ 8 : విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలు కల్పిస్తామని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం మండలంలోని అజ్జకొల్లు జెడ్పీ హెచ్ఎస్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, సదుపాయాల గురించి హెచ్ఎంతో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న నూతన తరగతి గదుల నిర్మాణానికి సంబంధించిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు టాయిలెట్స్ నిర్మాణం చేయాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ అబ్రహం లింకన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

బాలల పరిరక్షణ అందరి బాధ్యత

ధరూరు, ఏప్రిల్ 8 : బాలల పరిరక్షణ అందరి బాధ్యతని డీసీపీవో నర్సింహ అన్నారు. మంగళవారం మండలంలోని మార్లబీడులో మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ గ్రామ స్థాయిలోనే బాల్య వివాహాలు, లైగింక వేధింపులు, బాలకార్మిక వ్యవస్థపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అలాగే పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా గర్భిణులు, బాలింతలు, శిశువుల ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సురేశ్, పంచాయతీ కార్యదర్శి సరిత, బీపీఎం యువరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతాప్, అంగన్‌వాడీ టీచర్లు వరలక్ష్మి, ఎస్తేరమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

అలంపూర్, ఏప్రిల్ 8 : హైదరాబాద్ నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాది మహ్మద్ ముత్తాబాపై దుండగులు దాడి చేయడం హేయమైన చర్య అని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గవ్వల శ్రీనివాసులు అన్నారు. దాడిని ఖండిస్తు మంగళవారం అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా గవ్వల శ్రీనివాసులు మాట్లాడుతూ న్యాయపరంగా ఎదుర్కోలేక దాడికి పాల్పడడం తగదన్నారు. రోజు రోజుకు న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయని మండిపడ్డారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీధర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, నాగరాజు యాదవ్, గజేంద్ర గౌడ్, ఆంజనేయులు, వెంకటేశ్, మధు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ

గోపాల్‌పేట, ఏప్రిల్ 8 : సన్న బియ్యం పథకాన్ని మంగళవారం ఏదులతోపాటు చీర్కపల్లిలో తాసీల్దార్ మల్లికార్జున్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, నాయకులు సుఖేందర్‌రెడ్డి, గోపాల్‌యాదవ్, జనార్ధన్ రెడ్డి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల తనిఖీ

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 8 : మండలంలోని సోలీపూర్, రుక్కన్నపల్లి, ఉప్పర్‌పల్లి గ్రామాల్లోని రేషన్ దుకాణాలను మంగళవారం తాసీల్దార్ సుగుణ తనిఖీ చేశారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు

ఖిల్లా ఘణపురం, ఏప్రిల్ 8 : మండల కేంద్రంలోని అంగన్‌వాడీలో ఆర్ బీఎస్‌కే ఆధ్వర్యంలో చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మానసిక అంగవైకల్యం, బరువు తక్కువ గల పిల్లలను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఆహార నియమాలు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్లు రఘు, స్వప్న సూచించారు.

వైద్యులను నియమించాలి

వడ్డేపల్లి, ఏప్రిల్ 8 : అలంపూర్ చౌరస్తాలో నిర్మించిన వందపడకల దవాఖానకు వైద్యులను నియమించాలని కోరుతూ మంగళవారం ప్రజాసంఘాల నాయకులు తాసీల్దార్‌కు వినతి పత్రం అంద జేశారు.

జాగ్రత్త వహించాలి

ఎర్రవల్లి చౌరస్తా, ఏప్రిల్ 8 : మండలంలోని బీచుపల్లిలో ఎస్సీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మంగళవారం ప్రజలకు సైబర్‌నేరాలపై ఇటిక్యాల ఎస్సై వెంకటేశ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

మిషన్ భగీరథ నీరు వృథా

రేవల్లి, ఏప్రిల్, 8 : రేవల్లి నుంచి కేశంపేట వెళ్లే ప్రధాన రహదారిలో మిషన్ భగీరథ నీరు వృథాగా పోతున్నది. వేసవి కావడంతో ఇప్పటికే తాగునీటి కోసం ప్రజలు అల్లాడు తుండగా, తాగునీటిని వృథా చేయడమేమిటని ప్రజలు అధికారుల తీరుపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

రేవల్లి–కేశంపేట మధ్య లీకేజీతో వృథా అవుతున్న మిషన్ భగీరథ నీళ్లు

ధాన్యం సేకరణకు పకడ్బందీ చర్యలు

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల, ఏప్రిల్ 8 : యాసంగి సీజన్‌లో ధాన్యం సేకరణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీవో సమీపంలోని తన చాంబర్‌లో యాసంగి యాక్షన్‌ప్లాన్‌పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతిధాన్యం గింజ కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్యాడీ క్లీనర్, వేయింగ్ మిషన్లు, గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, తాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలని, అంతరాష్ట్ర బార్డర్ల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డీఎస్‌వో స్వామికుమార్, మేనేజర్ విమల, వ్యవసాయశాఖ అధికారి సక్రియానాయక్, జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

మల్దకల్ : చిన్నారుల కొలతలు చూస్తున్న సూపర్‌వైజర్

మల్దకల్, ఏప్రిల్ 8 : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా గర్భిణులు, బాలింతలతో సమావేశం నిర్వహించారు. సీడీపీవో హేమలత హాజరై మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. 2ఏండ్ల లోపు పిల్లల సంరక్షణలపై జాగ్రత్తలను వివరించారు.

నాణ్యమైన భోజనం అందించాలి..

అయిజ, ఏప్రిల్ 8 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని లీగల్ సెల్ జిల్లా అథారిటీ కార్యదర్శి ఘంటా కవిత ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని పులికల్ జెడ్పీ హెచ్ఎస్ ను ఆమె తనిఖీ చేశారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, వంటశాలలో పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు ఉన్నత శిఖరాలు చేరుకు నేలా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జహీర్, అరుణ, యాకోబు, రామాంజనేయులు, సుధీర్, మధు, సుమలత పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

మానవపాడు, ఏప్రిల్ 8 : మండలంలోని కలుకుంట్ల గ్రామంలో గర్భిణులకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు సూపర్ వైజర్ లక్ష్మీదేవి తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ లక్ష్మి దేవి, ఐసీడీఎస్ లీగల్ అధికారి శివయ్య, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన

పీజీ కళాశాల ఎదుట నిరసన తెలుపుతున్న అధ్యాపకులు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 8 : రాష్ట్రంలో 12 యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని మంగళవారం జిల్లా కేంద్రంలోని పీజీ కళాశాలలో అధ్యాపకులు తరగతులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సంధ్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 21 వల్ల కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు అగమ్య గోచరంగా మారుతాయని, వెంటనే జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధ్యాపకులకు బేసిక్, హెచ్ఆర్ఏ, డీఏ, 3శాతం వార్షిక ఇంక్రిమెంట్, జాబ్ సెక్యూరిటీ ఇవ్వాలన్నారు. నిరసనకు పీజీ కళాశాల విద్యార్థులు మద్దతు తెలిపారు.

గద్వాలలో..

గద్వాల రూరల్, ఏప్రిల్ 8 : రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 21ను వెంటనే రద్దు చేయాలని మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని నదీ అగ్రహారం వద్దనున్న పీజీ సెంటర్‌లో నిరసన చేపట్టారు. అనంతరం రాజీనామా పత్రాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకటేశ్‌కి అందజేశారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు శ్రీనివాసులు, మహేందర్, గోపినాథ్, రాథోడ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

గద్వాల అర్బన్, ఏప్రిల్ 8 : గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలైన ఘటన మంగళవారం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. మల్దకల్ మండలం అమరవాయికి చెందిన రాజు మంగళవారం బైక్‌పై వెళ్లి జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకొని తిరుగు ప్రయాణమయ్యాడు. మార్గమధ్యంలో గద్వాల మండలం పరుమాల స్టేజీ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టగా రాజుకు గాయాల య్యాయి.

వ్యక్తి ఆత్మహత్య

అలంపూర్, ఏప్రిల్ 8 : తుంగభద్రానది వంతెన కింద ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన అలంపూర్‌లో మంగళవారం చోటు చేసుకున్నది. ఎస్సై వెంకటస్వామి కథనం మేరకు నంద్యాల జిల్లా బనగానేపల్లె గ్రామానికి ఆదిత్య శశాంక్ (33) సోమవారం మధ్యాహ్నం వంతెన కింద గ్యాస్ సిలిండర్ (ఊపిరి ఆడని గ్యాస్) సాయంతో ముఖానికి కవర్ ధరించి ఆత్మహత్యకు పాల్పడాడు. మృతుడి సోదరి సురేఖ ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. క్లూస్ టీం సభ్యులు, అలంపూర్ సీఐ రవి బాబు పరిశీలించారు.

హైస్కూల్‌ను సందర్శించిన విద్యార్థులు

అలంపూర్, ఏప్రిల్ 8 : మండలంలోని కాశాపురం ప్రాథమికోన్నత, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కాంప్లెక్స్ పరిధిలోని అలంపూర్ న్యూప్లాట్స్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యా సంబంధిత పలు విషయాలపై అవగాహన పెంచుకొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకోవడానికి ఆసక్తి పెరిగే విధంగా మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఎంఈవో అశోక్‌కుమార్ తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

అలంపూర్ చౌరస్తా, ఏప్రిల్ 8 : గ్రామాల్లో ఉండే ప్రజలకు సైబర్ నేరాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని డీఎస్పీ మొగులయ్య అన్నారు. మంగళవారం ఉండవెల్లి మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దొంగతనాలు, నేరాలు, గోడవలు లేకుండా పోలీసులు నిఘా ఉంచాలన్నారు. గ్రామంలో ముస్లింలు రోడ్డు ముందుకు రెండు దుకాణాలు నిర్మిస్తున్నారని డీఎస్పీకి సమస్యను చెప్పడంతో నచ్చజెప్పారు.

ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు తీసుకోవాలి

ఇటిక్యాల, ఏప్రిల్ 8 : రాజీవ్ యువవికాసం పథకానికి సంబంధించి దరఖాస్తులను ఆఫ్‌లైన్‌లోనూ స్వీకరించాలని ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు ఎంపీడీవోకు సూచించారు. మంగళవారం ఆయన ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు దరఖాస్తులు ఎన్ని వచ్చాయని ఎంఈడీవోను అడిగి తెలుసుకొన్నారు. ఎంపీడీవో అజర్ మొయుద్దీన్ స్పందిస్తూ 400 దరఖాస్తులు ఆన్‌లైన్‌లో వచ్చాయని పేర్కొన్నారు. అలాగే ఎవ రైనా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పిస్తే స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ జయరాములు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

మల్దకల్, ఏప్రిల్ 8 : మండల కేంద్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను మంగళవారం ఎంపీడీవో ఆంజనేయ డ్డి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో రాజ శేఖర్, ఏపీవో సుజాత, తిమ్మరాజు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 8 : ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న పారిశుధ్య, సెక్యూరిటీ, సూపర్ వైజర్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటామని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి అన్నారు. మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పారిశుధ